మంగపేట పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు

ములుగులో సీఐటీయూ, డీవైఎఫ్ఐ నాయకులు

ముందస్తు అరెస్టులు సమంజసం కాదు

ములుగురూరల్/మంగపేట/మహదేవపూర్, నవంబర్ 19 : ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముందస్తు అరెస్టులు చేయడం సమంజసం కాదని నాయకులు అన్నారు. హనుమకొండలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో మంగళవారం పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజాపాలన అని చెప్పి, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిందని అన్నారు. మంగపేటలో అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, నిమ్మగడ్డ ప్రవీణ్, బియ్యని శ్రీను, రాజమల్ల సుకుమార్, పీ సతీశ్ ఉన్నారు.

మహదేవపూర్ : దళిత బంధు నాయకుడు జక్కయ్య

అన్నారు. ములుగులో పోలీసులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్‌లను అరెస్టు చేయడాన్ని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ గఫూర్‌పాషా ఖండించారు. మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన జిల్లా దళిత బంధు సాధన సమితి ఉపాధ్యక్షుడు వేమూనూరి జక్కయ్యను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

నిరుపయోగ వస్తువులను వృథా చేయొద్దు

మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి జయదేవ్

గోవిందరావుపేట, నవంబర్ 19 : నిరుపయోగ వస్తువులను వృథా చేయకుండా వాటి నుంచి ఉపయోగకర వస్తువులు తయారు చేసుకోవాలని గ్రీన్‌కార్ట్స్ రాష్ట్ర ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్ సూచించారు. జిల్లా విద్యాశాఖ సైన్స్ విభాగంలోని నేషనల్ గ్రీన్‌కార్ట్స్ ఆధ్వర్యంలో వేస్ట్ టూ వెల్త్ నిరుపయోగ వస్తువులు సద్వినియోగం చేసుకునే అంశంపై స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విద్యాసాగర్ హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పోటీల్లో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పస్రా విద్యార్థికి రూ.3వేలు, ద్వితీయ బహుమతి బండారుపల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ.2వేలు, తృతీయ బహుమతి రూ.వెయ్యి నగదును మంగపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, ఎంఈవో బొంది దివాకర్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్ఎంలు, నోడల్ అధికారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

మహదేవపూర్, నవంబర్ 19: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం పక్కనే వరి కోతను పరిశీలించి హార్వెస్టర్ డ్రైవర్‌కు సూచనలు చేశారు. ఆర్‌పీఎం 19పెట్టడంతో ధాన్యంలో తాలు శాతం తగ్గి నాణ్యమైన ధాన్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో శ్రీనాథ్, డీఎం రాములు, తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, డీటీ కృష్ణ, సీఈవో రాజబాబు, పీఏసీఎస్ సిబ్బంది శేషు, తిరుమల్, రైతులు పాల్గొన్నారు.

23న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

కృష్ణకాలనీ, నవంబర్ 19: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడామైదానంలో ఈనెల 23న సబ్ జూనియర్స్ విభాగంలో బాలబాలికలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య మంగళవారం తెలిపారు. సబ్‌జూనియర్స్ విభాగంలో 50, 100, 300, 400, 600 మీటర్లలో పరుగుపందెం, కిడ్స్ జావోలిన్ త్రో, స్టాండింగ్ బ్రాడ్ జంప్, లాంగ్ జంప్ క్రీడల్లో ఎంపికలు ఉంటాయన్నారు. 8, 10,12యేళ్లలోపు బాలబాలికలు అర్హులన్నారు. ప్రతిభ కనబర్చిన 25మందిని ఎంపిక చేసి డిసెంబర్ 1న మంచిర్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈనెల 23న అంబేద్కర్ క్రీడామైదానంలో జనన ధ్రువీకరణ పత్రంతో ఉదయం 9గంటల లోపు హాజరుకావాలని తెలిపారు. 98851 46117ను సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

CHANGE OF NAME
I, KANNEBOINA KAVITHA W/o KANNEBOINA KUMARASWAMY R/o H.No. 1-133, Chapala Banda, Mandapalle (Vill), Duggondi (Mdl), Warangal Dist TG, Have Changed my name from KANNEBOINA PADMA To KANNEBOINA KAVITHA and Solemnly Declare.

RENT

★3 floors building for rent, each floor has 3600sqft Ground floor for parking place available, opp:ASM DEGREE & PG WOMENS COLLEGE,Fort Road Warangal
M: 9849987808/8309884828.
NTW-17373

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం, నవంబర్ 19 : నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు రెండు రోజుల్లో సమకూర్చాలని కలెక్టర్ రాహుల్‌శర్మ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని గాంధీనగర్, మైలారం, కర్కపల్లి, భూపాలపల్లి మండలం కమలాపూర్, వేశాలపల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రాలను పరిశీలించారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ల ఏర్పాటులో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని మార్కెటింగ్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాల్లో ఒక్క ప్యాడీ క్లీనర్ చూడలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు రోజుల్లో ఏర్పాటు చేయకపోతే మార్కెటింగ్ ఎండీకి ఫిర్యాదు చేస్తానన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. ఎన్ని రోజుల క్రితం ధాన్యం తీసుకొచ్చారు. నిల్వలు ఎందుకు ఉన్నాయని రైతులు గోనె యాదయ్య, ఉల్లోజి మొగిలిని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం తెచ్చామని, తేమ శాతం 17 రాకపోవడం వల్ల నిల్వలున్నట్లు వారు బదులిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ట్రక్ షీట్ పరిశీలించారు. వ్యవసాయశాఖ అధికారులకు ధృవీకరణ తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో 20 టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని చెప్తే కేవలం 9మాత్రమే అందుబాటులో ఉన్నారని, అకాల వర్షాలు వస్తే పరిస్థితి ఏంటని డీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎం అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడి ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎఫ్ ఏ క్యూ వచ్చిన ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దన్నారు. నిల్వ ఉంచకుండా తక్షణమే ట్యాగ్ చేసి మిల్లులకు రవాణా చేయాలన్నారు. ఓపీఎమ్మెస్ చేయడం వల్ల నిధులు సకాలంలో జమయ్యేందుకు అవకాశం ఉందన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు విడివిడిగా ఉండాలని, గుర్తించడానికి గన్నీ సంచులపై సన్న రకానికి ఎరుపు, దొడ్డు రకానికి ఆకుపచ్చ రంగు గుర్తులు వేయాలన్నారు. ధాన్యం రవాణా చేసే ముందు మిల్లరలకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి వాలియానాయక్, ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, సహకార శాఖ మానిటరింగ్ అధికారి రాజు, ఆర్ఐ దేవేందర్, సీఈవోలు సురేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

వాకర్స్‌కు వ్యాయామ సామగ్రి అందజేస్తున్న కోచ్ కుమారస్వామి

వాకర్స్‌కు వ్యాయామ సామగ్రి అందజేత

ఏటూరునాగారం, నవంబర్ 19 : మండల కేంద్రంలోని వాకర్స్ అసోసియేషన్‌కు అవసరమైన వ్యాయామ సామగ్రి మండలకేంద్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సంగెం నాగరాజు బహూకరించారు. నాగరాజు బహూకరించిన సామగ్రిని వాకర్స్ అసోసియేషన్ కోచ్ పర్వతాల కుమారస్వామి వాకర్స్‌కు అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నరేందర్, వాకర్స్ సభ్యులు చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, పాలకుర్తి శ్రీనివాస్, ముక్కెర భిక్షపతి, గోస్కుల రాంబాబు, రాజబాబు, పర్వతాల లాలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కుంగ్ ఫూ అవసరం

ఏటూరునాగారం, నవంబర్ 19 : ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ దివ్య ఔషధమని బ్లాక్‌బెల్ట్ 7వ డాన్ వెంకట్‌బాబు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని గిరిజన భవన్‌లో రెడ్‌స్టార్ కుంగ్‌ఫూ ఇండియా ఇన్‌చార్జి, బ్లాక్ బెల్ట్ 8వ డాన్ అసిస్టెంట్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పెనక సమ్మయ్య ఆధ్వర్యంలో రెండు రోజులపాటు బ్లాక్ బెల్ట్ ఇన్‌స్ట్రక్టర్ల ప్రత్యేక కోచింగ్ క్యాంపు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి అతిథిగా వెంకట్‌బాబు హాజరై మాట్లాడుతూ కుంగ్‌ఫూ మార్షల్‌ఆర్ట్స్ చక్కటి ఆరోగ్యానికి, ఆత్మ నిగ్రహానికి దోహదపడుతుందన్నారు. అనంతరం శిక్షణ పొందిన సొడె సాంబశివరావు, మంకిడి సుధాకర్, ఆగబోయిన వెంకటేశ్వర్లు, తదితరులకు బ్లాక్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పెనక సమ్మయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే వేదిక

గణపురం, నవంబర్ 19: సమస్యలు పరిష్కారం కోసమే విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు టీజీ ఎన్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ బీ మల్ఛార్ నాయక్ అన్నారు. మంగళవారం టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం జిల్లా చైర్మన్ వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో గణపురం జీపీ ఆవరణలో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో లోకల్ కోర్టు ఏర్పాటు చేశారు. వివిధ సమస్యలపై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాలు స్వీకరించారు. కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ టెక్నికల్ రమేశ్, చరణ్ రాజ్, చరణ్‌దాస్, రామారావు, పాపిరెడ్డి, నాగరాజు, రాజ్‌కుమార్, విశ్వాస్‌రెడ్డి, సురేశ్, సబ్ ఇంజినీర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో పాణిని

ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీలు ప్రారంభం

ములుగురూరల్, నవంబర్ 19 : బండారుపల్లి గ్రామంలోని గిరిజనభవన్‌లో ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కరాటే పోటీలను మంగళవారం డీఈవో పాణిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికకానున్నారని తెలిపారు. అండర్-17 విభాగంలో బాలబాలికలకు ఈ పోటీలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్బు, పీడీలు గుండెబోయిన మల్లయ్య, నాగేందర్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకుంటున్న ఆగయ్య

ఆగయ్యకు కారల్ మార్క్స్ నేషనల్ అవార్డు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 19: బహుజన సాహితి అకాడమీ జాతీయ సంస్థ సీనియర్ కార్మిక నాయకుడు ఏబూసి ఆగయ్య కారల్ మార్క్స్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం బహుజన సాహితీ అకాడమీ హైదరాబాద్ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు ఎన్ రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు ఎంపిక పత్రాన్ని ఆగయ్య అందుకున్నారు. డిసెంబర్ 15న ఢిల్లీలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకోనున్నారు.

అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్లు

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు మంద సదాలక్ష్మి



నినాదాలు చేస్తున్న మంద సదాలక్ష్మి, రవీందర్

వెంకటాపూర్, నవంబర్ 19 : చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు మంద సదాలక్ష్మి ప్రశ్నించారు. మండల కేంద్రంలో మంగళవారం భారత మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) మహాసభను జనగాం రజిత అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా సదాలక్ష్మి హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు వివక్షతకు, అణచివేతకు గురువుతూనే ఉన్నారని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించకపోవడం వివక్షకు నిదర్శనమన్నారు. మహిళలను చైతన్యవంతం చేయడానికి ఈ నెల 23న హైదరాబాద్‌లో రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ మహిళా పోరాటాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేశిని విజయ, అధ్యక్షురాలిగా దాసరి సరోజన, ప్రధాన కార్యదర్శిగా జనగాం రజిత, కోశాధికారిగా ఎండీ పర్వీన, ఉపాధ్యక్షులుగా కొయ్యడ లక్ష్మి, సామల రమ, కార్యదర్శులుగా బందెల జ్యోతి, జనగాం కృష్ణవేణి, కార్యవర్గ సభ్యులుగా జనగాం శోభ, సరోజిని, వెంకటలక్ష్మి, నీల, రాజేశ్వరి, లక్ష్మి, శోభ, ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బండి నర్సయ్య, జనగాం రామస్వామి, శ్రీరాముల సమ్మక్క, పోశమ్మ, సరిత, రమ, లక్ష్మి, తిరుమల, మొగిలి, జయశ్రీ, ప్రమీల పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు ప్రణాళికలు

సింగరేణి భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి


అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సూచనలు చేస్తున్న జీఎం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 19 : సింగరేణి భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నవంబర్‌కు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకతపై విలేకరులతో మాట్లాడారు. నవంబర్ చివరి నాటికి 25.44 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 18వ తేదీ వరకు 18.45 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించామని, నెల చివరి వరకు లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో 5,300 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరిలో చాలా మంది సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదని, ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుత సంవత్సరంలో 265 మంది కార్మికులు 75 మస్టర్లు, 50 మంది కార్మికులు 0 మస్టర్లు మాత్రమే చేశారని వివరించారు. విధులకు హాజరు కాని కార్మికుల కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేటీకే ఓసీ-2, 3 గనుల్లో ఉత్పత్తి పెంచడానికి భూ సేకరణ ప్రక్రియను త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అసోషియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర్‌రావుతో కలిసి జీఎం స్థలాన్ని పరిశీలించారు. విగ్రహం అందరికీ కనిపించేలా సుందరంగా ఏర్పాటు చేయాలని డీజీఎం (సివిల్) రవికుమార్‌ను జీఎం ఆదేశించారు. కార్యక్రమంలో డీవైజీఎం (సివిల్) రవికుమార్, ఎస్టేట్స్ అధికారి సాగర్, పర్సనల్ మేనేజర్ కాపూరి మారుతి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్తాపక ఉపాధ్యక్షుడు ఎంవీ రావు, బ్రాంచ్ సెక్రటరీ దశరపు సంజీవరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్‌పాల్గొన్నారు.

కుట్ర కోణంపై సమగ్ర విచారణ చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహదేవపూర్, నవంబర్ 19 : బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై హత్యకు కుట్ర కోణంపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని ఆ పార్టీ నాయకుల డిమాండ్ చేశారు. మంగళవారం వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం వెంటనే పుట్ట మధుకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్నా మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాశ్, తడకల రమేశ్, కూరతోట శ్రీహరి, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, టౌన్ అధ్యక్షుడు రెవెల్లి రాజశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ జాగృతి మహేశ్, మాజీ వార్డు సభ్యులు కడార్ల శంకర్, మనోజ్, రవి పాల్గొన్నారు.

'ప్రజాపాలన కళా యాత్ర'ను ముమ్మరంగా నిర్వహించాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 19: తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపాలన కళాయాత్ర వాహనాలను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం కళాయాత్ర కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలు

- **ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం**
- **రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**

టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క

ములుగురూరల్, నవంబర్19(నమస్తేతెలంగాణ) : జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించిన గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందని అన్నారు. 10నెలల కాలంలో 54వేల మందికి ఉద్యోగాల నియామక పత్రాలను ప్రభుత్వం అందించిందని తెలిపారు. ములుగు గ్రంథాలయంలో చదివిన యువతలో తొమ్మిది మంది టీచర్ ఉద్యోగాలు సాధించడం సంతోషకరమని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రంథాలయ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని పుస్తకాలకు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు ములుగు టౌన్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో టాయిలెట్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యత..

తండాల అనుసంధానం కోసం లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం ఆమె జాకారం నుంచి వెంకటాపురం మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి రూ.80లక్షలతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. వెంకటేశ్వరపల్లి నుంచి లక్ష్మారెడ్డిపల్లి వరకు రూ.80లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను, రూ.కోటి 20లక్షలతో నిర్మిస్తున్న యేసునగర్, దేవనగర్, యాపలగడ్డ బీటీ రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. అంతకు ముందు ములుగులో జాతీయ రహదారి డివైడర్ మధ్యలో మంత్రి మొక్కలు నాటారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డీపీవో దేవరాజు, ఎంపీడీవో రామకృష్ణ, ఇన్‌చార్జి డీడబ్ల్యూవో శిరీష పాల్గొన్నారు.

గ్రంథాలయాలు సమాజాభివృద్ధికి సోపానాలు

కృష్ణకాలనీ, నవంబర్ 19: గ్రంథాలయాలు సమాజాభివృద్ధికి సోపానాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టీ శ్రీలత అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పుస్తక పఠనం ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చంద్రమౌళి, గ్రంథాలయ సిబ్బంది టీ చంద్రమౌళి, పీ రవీందర్, బీ రాకేశ్, కే మంజూల పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై అదనపు కలెక్టర్‌కు వినతి

ములుగురూరల్, నవంబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగులు మంగళవారం అదనపు కలెక్టర్ సంపత్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తామని మ్యానిపెస్టోలో ప్రకటించి నేటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని అన్నార